ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

బొల్లాపల్లి, ఫిబ్రవరి 6 (ప్రభాన్యూస్); మండలంలోని వెల్లటూరు సరికొండ పాలెం మధ్యలో వినుకొండ నుండి పల్లలచెరువు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. సరికొండ పాలెం తండాకు చెందిన మూడవ పెద్ద హనుమాన్ నాయక్ చిన్న హనుమాన్ నాయక్ ఇద్దరు ద్విచక్ర వాహనంపై స్కూలుకు బయలుదేరారు ఉదయం 8 గంటల వరకు మంచు ప్రభావం తగ్గకపోవడంతో ఆటోను క్రాస్ చేయబోయి అతివేగంతో ఆర్టీసీ బస్సును ఢీకొన్నారు. స్థానికులు ఇద్దరూ నీ నరసరావుపేట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.

ప్రమాదవశాత్తూ పొగాకు బ్యారెల్ దగ్ధం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 06 (ప్రభ న్యూస్) : ప్రమాదవశాత్తు పొగాకు బ్యారెన్ అగ్నికి ఆహుతైన సంఘటన మండలంలోని బొప్పిడి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సోమవారం అగ్రిమాపక అధికారులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని బొప్పూడి గ్రామం పరిధిలో పూసల సీతమ్మ పొగాకు బ్యారెన్ నిర్వహిస్తుంటారు. ఆదివారం అర్ధరాత్రి పొగాకు కాల్చే క్రమంలో ప్రమాదవశాత్తు బ్యారెన్ కు నిప్పు అంటుకుంది. ఇది గమనించిన స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సుమారు 2లక్షల మేర ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా..

కాపుసేన అధ్యక్షులుగా ఆవుల, మహీపతి

శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ

నరసరావుపేట, ఫిబ్రవరి 6 (ప్రభన్యూస్): పల్నాడు జిల్లా కాపుసేన అధ్యక్షులుగా ఆవుల శ్రీనివాసరావు, మహీపతి లక్ష్మీనారాయణలు నియమితులు య్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు కర్ణా శ్రీనివాసరావు వీరికి నియామకపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ మేరకు కాపు సంఘం బలోపేతానికి కృషిచేస్తామని వారు తెలిపారు.

సచివాలయంలో తనిఖీలు

మంగళగిరి, ఫిబ్రవరి 6 ప్రభన్యూస్: నగరంలోని బ్యాంక్ కాలనీలో ఉన్న19వ వార్డు సచివాలయాన్ని మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ హేమామాలిని రెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది అటెండెన్స్ రిజిస్టార్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తప్పని సరిగా యూనిఫాం లు ధరించి తమ విధులకు హాజరు కావాలని సూచించారు. అలానే ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండి సచివాలయ సేవలను అందించాలని అన్నారు. సచివాలయ సెక్రటరీలు వార్డులలో వాలంటీర్ల తో కలిసి తప్పని సరిగా పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషిచేయాలని అన్నారు. పరిష్కారం కాని సమస్యల వివరాలు పై అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారు.

అధికారి అవినీతిపై విచారణ జరిపించాలి

చేబ్రోలు, ఫిబ్రవరి6(ప్రభన్యూస్): మండలంలో ఫారసరఫరాల శాఖ అధికారి అవినీతిపై విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి సోమవారం ఫిర్యాదు అందింది. పంచాయతీ పరిధిలోని పాతరెడ్డిపాలెంకు చెందిన చౌకడిపో డీలర్ సోమవారం కలెక్టర్ ఆఫీసులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. మండలంలోని చౌకడిపో డీలర్ల వద్ద ప్రతినెలా మామూళ్ళు వసూలు చేస్తుందని, ఈవసూళ్ళ కోసం ఒక డీలర్‌ను నియమించిందని, మామూళ్ళను నేను ఇవ్వకపోవడంతో కక్షగట్టి నేను నిర్వహిస్తున్న 40వ నెంబర్ చౌకడిపోను నానుండి తొలగించిందని తెలిపింది. డిపో తొలగించేటప్పుడు తనకు నోటీసు ఇవ్వడంగాని, కనీసం చెప్పడంగాని చెయ్యలేదని, అదేమని అడిగితే నిర్లక్ష్యపు సమాధానంతో చులకనగా మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొంది. ఈఫిర్యాదుతోపాటుగా కొన్ని రుజువులను కూడా కలెక్టర్ దృష్టికి ఆమె తీసుకెళ్ళారు.

రైతులను దగా చేసి పరారైన వ్యాపారి

క్రోసూరు, ఫిబ్రవరి 06 (ప్రభ న్యూస్) : మండల పరిధిలోని దొడ్లేరు గ్రామ రైతులమైన చాలా ఏళ్లుగా వరి పండించి . పండించిన ధాన్యాన్ని పంట పెట్టుబడి అవసరాల నిమిత్తం తీసుకువచ్చిన డబ్బులు చెల్లించడానికి దొడ్లేరు గ్రామం పక్కనే ఉన్న కొండూరు పంచాయతీ పరిధిలోని చట్టు బోడు తండాలోని బాణావతి బాలాజీ నాయక్ కు సుమారు 30 మంది రైతులు 1800 బస్తాల వరకు దాదాపు 30 లక్షల రూపాయలు విలువ చేసే ధాన్యాన్ని గత సంవత్సరం డిసెంబర్ నెల 20 , 21 తేదీలలో అమ్మినట్లు రైతులు తెలిపారు. ఇంటి దగ్గరికి వెళ్లి అతని గురించి తెలుసుకునే ప్రయత్నం చేయగా అతని భార్య చాలా నిర్లక్ష్యంగా మాట్లాడుతూ ఐపీ నోటీసులు పంపిస్తామని బెదిరిస్తున్నారని వాపోతున్నారు. ఈ విషయంపై జనవరి 14 వ తేదీన ఎస్ఐ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. మరల తర్వాత ఎస్సైను నాలుగైదు సార్లు కలిసి కేసు నమోదు చేయమని అడిగిన నేపద్యంలో అతని భార్యను విచారించినప్పటికీ ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఈ విషయంపై పల్నాడు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎస్పీ కి దొడ్లేరు గ్రామ రైతులు విన్నవించుకున్నారు.

రెంటపాళ్లలో బ్యాంకుకు తాళాలు వేసిన ఖాతాదారులు

గేటు ముందు బైఠాయించిన ఖాతాదారులు

సత్తెనపల్లి రూరల్, ఫిబ్రవరి 6(ప్రభన్యూస్): మండల పరిధిలోని రెంటపాళ్ల గ్రామంలో సోమవారం యూనియన్ బ్యాంక్ కు ఖాతాదారులు తాళాలు వేసిన సంఘటన చోటుచేసుకుంది.బ్యాంక్ అధికారులను లోపలికి వెళ్లకుండా అడ్డగించి బయట గేటుకు తాళాలు వేసి ఖాతాదారులు గేటు ముందు బైఠాయించారు. తమ గోల్డ్ పోయిందని ఫిర్యాదు ఇచ్చిన ఇంతవరకు బ్యాంక్ అధికారులు వివరణ ఇవ్వలేదని ఖాతాదారులు ఆవేదన వ్యక్తంచేశారు.గత నెలలో మాయమైన బంగారం తమకు ఎప్పుడు వస్తుందో తెలపాలంటూ బ్యాంకు ముందు మహిళలు, రైతులు ఆందోళన చేపట్టారు.త్వరితగతిన తమ బంగారం వివరాలను బ్యాంక్ అధికారులు తమకు తెలియజేయాలని, బంగారాన్ని ఇప్పించాలని ఖాతాదారులు ,రైతులు మహిళలు డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు గొడవ లేమి జరగకుండా ముందస్తు రంగ ప్రవేశం చేశారు.

నదిలో దూకిన తల్లీ పిల్లలను కాపాడిన జాలర్లు

రెంటచింతల, ఫిబ్రవరి 6 (ప్రభా న్యూస్) : మండలంలోని సత్రశాల కృష్ణానదిలో ఇద్దరు పిల్లలతో కలసి దూకిన తల్లి ఇద్దరు బాలికలను స్థానిక జాలర్లు వెంకటేష్ నూకరాజు శ్రీనులు కాపాడిన సంఘటన సోమవారం జరిగింది. ఎస్ఐ షమీర్ భాష తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని జెట్టిపాలెం గ్రామానికి చెందిన పి.మల్లేశ్వరీ, శ్రీనులు భార్యాభర్తలు. వీరి మధ్య తరుచు గొడవలు జరుగుతున్న నేపథ్యంలో ఆడపిల్లలతో కలిసి నదిలో దూకగా సమీ పంలోని జాలర్లు రక్షించారు. రెంటచింతలలోని ప్రయివేట్ వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం లేదని ఎస్ఐ చెప్పారు. కుటుంబీకులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

శావల్యాపురం, ఫిబ్రవరి 6 (ప్రభన్యూస్) : రెండు బైకులు ఢీ కొని మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన కారుమంచి సమీపాన నాలుగు రోడ్లకూడలి వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వినుకొండ నుండి బైకు పై వస్తున్న రావూరి సరోజిన(70), అడవిపాలెం నుండి వస్తున్న గుర్తుతెలియని వేరొక బైకు నాలుగు రోడ్ల వద్దకు రాగానే రెండు ఢీకొనడంతో బైక్ పై ఉన్న మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 కు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ లో మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఇద్దరికి గాయాలు...

క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

మండలం కృష్ణాపురం సమీపంలో గుంటూరు నుండి కర్నూలు వెళ్ళు జాతీయ రహదారిపై వినుకొండ నుండి వస్తున్న లారీ, ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొనడంతో బైకుపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తులను 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బైకుపై వెళ్తున్న వ్యక్తి వినుకొండ లోని హీరో షోరూం లో పనిచేస్తూ అక్కడికి వెళుతున్నట్లు సమాచారం. బైకును ఢీ కొట్టిన లారీ ఆపకుండా పోవడంతో స్థానికులు వెంబడించి లారీను పోలీసులకు అప్పగించారు.

కలెక్టర్ కార్యాలయం వద్ద వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నరసరావుపేట, ఫిబ్రవరి 6 (ప్రభన్యూస్): షేక్ రెహమాన్ అనే వ్యక్తి స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద ఎలుకల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద తన దుకాణాన్ని వైసీపీ నాయకులు ఖాదర్ బాషా, కోటిరెడ్డిలు అన్యాయంగా తొలగించారని ఆరోపించాడు. మాజీ మంత్రి కాసు హయాంలో తమకు దుకాణాన్ని కేటాయించినట్లు తెలిపాడు. అదే సమయంలో స్పందన కార్యక్రమానికి వచ్చిన డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టిడిపి నాయకులు హుటాహుటిన బాధితుడిని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. ఈ విషయాన్ని స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. నియోజకవర్గంలో వైసీపీ అరాచకాలు మితిమీరి పోయాయని డాక్టర్ చదలవాడ అన్నారు.

ఇద్దరి పిల్లలతో సహా తల్లి దుర్మరణం

శివలింగేశ్వరి, కుమారుడి మృతదేహాలు

నరసరావుపేట, ఫిబ్రవరి 6 (ప్రభ న్యూస్): పిల్లలతో సహా బలవన్మరణానికి మహిళ పాల్పడిన సంఘటన స్థానిక పెద్దచెఱువులోని మహాలక్ష్మినగర్‌లో సోమవారం జరిగింది. దొండేటిశివలింగేశ్వరి (27) తన ఇద్దరు కుమారులతో బలవన్మరణానికి పాల్పడింది. డిఎస్పీ విజయభాస్కర్ తెలిపిన వివారాల మేరకు ఏడు సంవత్సరాల క్రితం దొండేటి ఇంద్రసేనారెడ్డికి శివలింగేశ్వరికి వివాహం జరిగింది. వారికి చరణ్‌సాయిరెడ్డి(8), జితిన్‌రెడ్డి(4) ఇద్దరు కుమారులు కలిగారు. ఇంద్రసేనారెడ్డి వేరొక మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గత కొన్నేళ్ళుగా భార్యా భర్తల మధ్య మనస్పర్ధలు నెలకొన్నాయి. సోమవారం ఉదయం శివలింగేశ్వరి పిల్లలను పాఠశాలలో వదలి వెళ్ళాలని కోరింది. ఈ విషయమై ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇంద్రసేనారెడ్డి బయటకు వెళ్ళగానే ఇద్దరు చిన్నారులకు ఉరివేసి తాను కూడా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. శివలింగేశ్వరి మామ బయటినుండి ఇంటికి వచ్చి ముగ్గురు మృతిచెందిన విషయాన్ని గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కడుపునొప్పి తాళలేక వృద్ధుడి ఆత్మహత్య

చిలకలూరిపేట, ఫిబ్రవరి 6 (ప్రభ న్యూస్) : కడుపునొప్పి తాళలేక వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణం లోని రజకకాలనీలో చోటుచేసుకుంది. సోమవారం అర్బన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రజకకాలనీ లో నివాసం ఉండే కోనపల్లి వెంకటేశ్వర్లు (79) గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. గత కొన్ని రోజులుగా ప్రకాశం జిల్లా గొల్లపూడి గ్రామంలోని రెండో కుమార్తె వద్ద ఉండి ఆదివారం రాత్రి పట్టణానికి తిరిగి వచ్చాడు. నివాసంలో ఎవరూ లేని సమయంలో కడుపు కడుపునొప్పి తాళలేక తన ఇంట్లో రేకుల షెడ్డు పైపుకు ప్లాస్టిక్ వైరుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం ఉదయం కరెంటు బిల్లు తీసే వ్యక్తి గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు బంధువులకు సమాచారం ఇచ్చారు. కుమార్తె నెల్లూరి ప్రభావతి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రధ్వి ఎస్టేట్ రికన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

PARAS

నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం: ఇం.నెం.1-55, రాజప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-I, మజీద్‌బండ రోడ్డు, కొండాపూర్, హైదరాబాద్-500 084,

ఫోన్ 040-41413333, ఫ్యాక్స్ 040-41413301. ఇ-మెయిల్ co@paras.org.in, వెబ్: www.paras.org.in

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు గ్యారంటార్లకు తెలియజేయునది ఏమనగా హామీ గల రుణదాతకు తనఖా ఉంచిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులు ఇంతకుముందటి ఆంధ్రా బ్యాంక్ యొక్క, అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినవి మెస్సర్స్ వడ్డుమూడి కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ & మెసర్స్ వరుణ్ అగ్రో ప్రొడక్ట్స్, రుణం మెస్సర్స్ ప్రుధ్వి ఎస్టేట్ రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS) హామీగల రుణదాతకు అస్సైన్ చేయబడినందున, 04-03-2023(అనగా శనివారం) "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే","ఉన్నది ఉన్నట్లుగానే" మరియు"అక్కడ ఏదేని ఉంటే అలాగే" పద్ధతిన విక్రయించబడును.

1	మెస్సర్స్ వడ్డుమూడి కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్	రుణగ్రహీతగా మెసర్స్ వడ్డుమూడి కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, గ్యారంటార్లుగా శ్రీమతి వడ్డుమూడి పద్మావతి, శ్రీ వడ్డుమూడి అయ్యప్పచౌదరి మరియు శ్రీ వడ్డుమూడి శివసుబ్బారావుల నుండి హామీగల రుణదాత అనగా పారస్ కు బాక్ ఉన్న 31-01-2023 నాటికి చెల్లించవలసిన రూ. 8,73,92,985/- (ఎనిమిది కోట్ల డెబ్బై మూడు లక్షల తొంబై రెండు వేల తొమ్మిది వందల ఎనబై ఐదు రూపాయలు మాత్రమే) సహా ఆపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలు రాబట్టుట కొరకు.
2	మెసర్స్ వరుణ్ అగ్రో ప్రొడక్ట్స్	రుణగ్రహీతగా మెసర్స్ వరుణ్ అగ్రో ప్రొడక్ట్స్ గ్యారంటార్లు/తనఖాదారులుగా శ్రీ మన్నవ జగదీష్‌బాబు, శ్రీ పాలూరి శ్రీనివాస కిషోర్ రెడ్డి, శ్రీమతి మన్నవ స్వర్ణలత, శ్రీ ధరణికోట లక్ష్మి నారాయణ నుండి హామీగల రుణదాత అనగా పారస్ కు బాక్ ఉన్న 31-01-2023 నాటికి చెల్లించవలసిన రూ. 6,47,34,436/- (ఆరు కోట్ల నలబై ఏడు లక్షల ముప్పై నాలుగు వేల నాలుగు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) సహా ఆపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలు రాబట్టుట కొరకు.

వేలం/రిజర్వు ధర మరియు బయానా సొమ్ము ధరావతు వివరాలు మరియు హామీగల ఆస్తి వివరణ దిగువ విధంగా ఉన్నవి

తనిఖీ తేదీ మరియు సమయం	బిడ్ సమర్పించుటకు చివరి తేదీ	వేలం తేదీ	వేలం సమయం	కనీస బిడ్ పెంపు
24.02.2023(శుక్రవారం) ఉ॥11.00గం.ల నుండి మ॥2.00గం. మధ్య	04-03-2023న మ॥2.00గం.లకు లేదా లోపు	04.03.2023 శనివారం	మ॥2.30గం.ల నుండి	రూ. 50,000/-

వేలం ప్రదేశం	మెసర్స్ ప్రుధ్వి ఎస్టేట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్, ఇం.నెం.1-55, 4వ అంతస్తు, రాజప్రాసాదము, మజీద్‌బండ రోడ్డు, కొండాపూర్, హైదరాబాద్-500 084,

స్థిరాస్తుల వివరణ

1. మెస్సర్స్ వడ్డుమూడి కాటన్ మిల్స్ ఖాతాలో

ఐటం నెం.1	రిజర్వు ధర రూ. 3,60,00,000/-	బయానా సొమ్ము ధరావతు రూ. 36,00,000/-

మెస్సర్స్ వడ్డుమూడి కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నకు చెందిన ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలంలో అసెస్‌మెంట్ నెం. 2551, 3095 తో గణపవరం గ్రామం వద్ద ఉన్న డి.నెం. 5-299 తో అందులో ఉన్న భవనం మరియు గోదాన్లతో ఫ్యాక్టరీ భూమి విస్తీర్ణం ఎ.లు. 1.35 సెంట్లు లేదా 6534 చ.గ.లు (డి.నెం.128/సి2 లో మొత్తం ఎ.లు. 7-56 సెంట్లు) మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, జాతీయ రహదారి 5 (జటి రోడ్డు), దక్షిణం: శ్రీ చిలకల రామాంజనేయులు యొక్క ఆస్తి - డోర్ నెం.5-289, పడమర: శ్రీ చుండి రంగనాయకులు యొక్క ఆస్తి, ఉత్తరం: శ్రీ చుండి రంగనాయకులు యొక్క భూమి మరియు డోర్ నెం.5-314, శ్రీ చుండి సుబ్బారావుకు చెందినది ఇందులో మెస్సర్స్ హిందుస్తాన్ కాటన్ ఉన్నది.

ఐటం నెం.2	రిజర్వు ధర రూ. 80,00,000/-	బయానా సొమ్ము ధరావతు రూ. 8,00,000/-

శ్రీ వడ్డుమూడి శివ సుబ్బారావు తండ్రి శ్రీ వడ్డుమూడి కృష్ణమూర్తి నకు చెంది, ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం యొక్క రాచపాటివారిపాలెం గ్రామం, ప్రత్తిపాడు గ్రామం వద్ద ఉన్న డి.నెం. 982 వద్ద వ్యవసాయేతర భూమి విస్తీర్ణం ఎ.లు. 2.75 సెంట్లు మరియు సరిహద్దులు: తూర్పు: డి.నెం. 983/బి లో వసీమల్ల కోటేశ్వర రావునకు చెందిన భూమి, దక్షిణం: ఎన్.ఎస్.పి. కాలువ, పడమర: డొంక, పారంబోకు, ఉత్తరం: ఆర్ & బి రోడ్డు.

2. మెస్సర్స్ వరుణ్ అగ్రో ప్రొడక్ట్స్ ఖాతాలో

ఐటం నెం.1	రిజర్వు ధర రూ. 30,00,000/-	బయానా సొమ్ము ధరావతు రూ. 3,00,000/-

శ్రీమతి మన్నవ స్వర్ణలతకు చెందిన ఆస్తి గుంటూరు, పాత గుంటూరు, యాదవ హై స్కూల్ యొక్క ఉత్తరం వైపు, కొత్త వార్డు నెం.8, పాత వార్డు నెం.7 బ్లాక్ నెం.11, ఇంటి నెం. 16-15-230 దగ్గర, టి.ఎస్.నెం. 881/1 మరియు 881/2లో 216.3చ.గల. విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం. సరిహద్దులు :తూర్పు: వేరెల్ల హనుమయ్యచే ఇతరులకు విక్రయించబడిన ఆస్తి- 66 అడుగులు, పడమర: గుంటువల్లి పున్నమ్మచే ఇతరులకు విక్రయించబడిన ఆస్తి- కొంతమేర, కొల్లి వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి- కొంతమేర-66 అడుగులు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు- 29.6 అడుగులు, దక్షిణం: యాదవ హై స్కూల్ యొక్క ప్రహరీ గోడ- 29.6 అడుగులు.

ఐటం నెం.2(ఒక లాట్ క్రింద ఎ & బి)	రిజర్వు ధర రూ. 2,30,00,000/-	బయానా సొమ్ము ధరావతు రూ. 23,00,000/-

ఐటం నెం.2ఎ: శ్రీ పాలూరి శ్రీనివాస కిషోర్ రెడ్డికి చెందిన, గుంటూరు జిల్లా, కొరిటిపాడు సబ్-డివిజన్, గోరంట్ల గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద డి.నెం. 324/సి, 323/డి మరియు 324/డి వద్ద ఖాళీ స్థలం, విస్తీర్ణం 1040.60చ.గ.లు (సై 3 డి నెంబర్లలో 2081.20చ.గ.ల యొక్క 1/2) సరిహద్దులు: తూర్పు: తియ్యగూర బ్రహ్మారెడ్డి భూమి, దక్షిణం: సర్కారు డొంక, పడమర: దాది అంకయ్య మరియు ఇతరుల భూమి, ఉత్తరం: తియ్యగూర బస్వీరెడ్డి భూమి.

ఐటం నెం.2బి: శ్రీ పాలూరి శ్రీనివాస కిషోర్ రెడ్డికి చెందిన, గుంటూరు జిల్లా, కొరిటిపాడు సబ్-డివిజన్, గోరంట్ల గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద, డి.నెం. 324/సి, 323/డి మరియు 324/డి వద్ద ఖాళీ స్థలం, విస్తీర్ణం 1040.60చ.గ.లు (సై 3 డి నెంబర్లలో 2081.20చ.గ.ల యొక్క 1/2) సరిహద్దులు: తూర్పు: తియ్యగూర బ్రహ్మారెడ్డి భూమి, దక్షిణం: సర్కారు డొంక, పడమర: దాది అంకయ్య మరియు ఇతరుల భూమి, ఉత్తరం: తియ్యగూర బస్వీరెడ్డి భూమి.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు, దయచేసి హామీగల రుణదాత యొక్క వెబ్‌సైట్ అనగా www.paras.org.in ఇవ్వబడిన లింకును దయచేసి చూడండి

తేది : 04-02-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి